విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 10,ఏప్రిల్ 2023

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ,యువతకు ఉపాధి కరువు

విశాలాంధ్ర - శిరివెళ్ళ : మండల కేంద్రంలోని పలు వార్డులలో వరుసగా మూడవరోజు రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి యామగురప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఇదేమి కర్మ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ,ప్రజా సమస్యలను వెలికితీస్తూ, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ రెట్టించిన ఉత్సాహంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. 13వ వార్డు, మరియు బీసీ కాలనీలలో ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు.ప్రజల నుండి పలు సమస్యలు ఆసక్తికర సమస్యలు ప్రభుత్వంపై అసహనాన్ని వ్యక్తం చేసే సమస్యలు కోకోల్లలుగా ముందుకు వస్తున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రివర్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికై తమ జేబులు నింపుకోవడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.కనీసం పబ్లిక్ ట్యాపులు, డ్రైనేజీ కాలువలను, ప్రధాన వీధులలో పరిసరాల శుభ్రతను వీధి బల్బులు వేయలేని గత్యంత స్థితిలో నేటి పాలకులు ఉన్నారని ఘాటుగా విమర్శించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పసుల రామకృష్ణ, పిపి లింగమయ్య నివాసంలో ఆమె విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.రాష్ట్రంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అధికమయ్యాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, గుట్కా, గంజాయి, చీపులిక్కర్ల మాఫియా అధికమై యువత ఆత్మహత్యల వైపు చూస్తున్నారని భూమా అఖిలప్రియ ఆవేదన వ్యక్తం చేశారు .ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తాను మరియు భూమా దంపతులు చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం

ఉన్నటువంటి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఏమీ చేయలేదని అన్నారు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన జగనన్న మా భవిష్యత్తు అనే కార్యక్రమం నిర్వహించడం అస్యాస్పదమన్నారు. స్టిక్కర్లు అంటించుకుంటే అభివృద్ధి కనిపించదని అభివృద్ధి చేస్తే ప్రజలే గుండెల్లో దాచుకుంటారని గోడలకు డోర్లకు ఎక్కడపడితే అక్కడ స్టిక్కర్లు అంటించే ముందు అభివృద్ధి సంక్షేమం చేసి చూపించాలన్నారు.మూడవ రోజు ఇదేం కర్మ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా టిడిపి బీసీ నేత పసుల రామకృష్ణ మరియు పిపి లింగమయ్య నివాసంలో అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఘనంగా కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

విశాలాంధ్ర - నంద్యాల : తొలితరం కమ్యూనిస్టు, భూపోరాట యోధులు సుదీర్ఘ కాలం సీపీఐ జాతీయ ప్రధాన

కార్యదర్శిగా ప్రజా ఉద్యమాల్ని నడిపించి తన ఆస్తుల్ని పేదలకు పంచిన అరుదైన మహోన్నతులు, ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి సందర్భంగా నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయుడు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు, ఇన్సాఫ్ నాయకులు అస్లాంభాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, విజయవాడ రౌడీల గుండెల్లో జనసేవాదళ్ స్థాపించి రైళ్లు పరిగెత్తించి స్ఫూర్తి ప్రదాత, కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, మహా మనిషి, యావద్ ఆస్తిని పేదలకు పంచిన త్యాగశీలి, ధనిక పేద తేడాల్లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తి కామ్రేడ్. చంద్ర.రాజేశ్వరరావు అని కొనియాడారు. చిన్న వయసులోనే చల్లపల్లి రాజాకు వ్యతిరేకంగా పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించారని, తన వాటాగా వచ్చిన భూములను పేదలకు పంచారని కొనియాడారు.

విలేకరికి పరామర్శ

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండల ఆంధ్రప్రభ సీనియర్ విలేకరి సుల్తాన్ మోహిద్దీన్ ను మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. సుల్తాన్ గత నెలలో గొంతు సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చారు.ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విలేకరి ఇంటికి వెళ్లి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. టిడిపి మండల అధ్యక్షుడు శేషి రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం,పట్టణ అధ్యక్షుడు ఖలీల్ పాల్గొన్నారు.

గెలుపోటములో సమానంగా స్వీకరించాలి

విశాలాంధ్ర - అవుకు : క్రీడలలో గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

అని స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో లక్ష్మీ కంబగిరి స్వామి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కబడ్డీ పోటీలలో 8 జట్లు పాల్గొన్నాయి. ఈ కబడ్డీ పోటీలను వైసీపీ సీనియర్ నాయకుడు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి, చల్లా విగ్నేశ్వర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కొండమీది గ్రామాలు అంటే గ్రామాలు కాదని తమ కుటుంబాలని ఈ గ్రామాల కోసం మా తాతలు, తండ్రులు ఇప్పుడు మేము ఏ అవసరం వచ్చినా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. లక్ష్మీ కంబగిరి స్వామి మా ఇంటి ఇలవేల్పని కొండమీద గ్రామాల ప్రజలే కాకుండా నియోజకవర్గం లోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆ కమగిరి స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. కమగిరి స్వామి తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సికిందర్, రసూల్, గోవిందరాజులు చల్లా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి సన్మానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని 13వ వార్డు కు చెందిన

మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొత్తపేట జిక్రియ కుటుంబ సభ్యులు మాజీ మంత్రి భూమా అఖిల ప్రియను ఘనంగా సన్మానం చేశారు, టీడీపీ ప్రవేశపెట్టిన రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు పట్టు చీర ఇచ్చి, పట్టు సాలువ కప్పి, పూల మాలలతో ఘనంగా సన్మానం చేశారు. భూమ నాగిరెడ్డి తో పరిచయం ఏర్పడినప్పటి నుండి నాడు భూమా శోభనాగిరెడ్డి గారికి, నేడు భూమా అఖిల ప్రియ గారికి సాంప్రదాయ బద్ధంగా పసుపు కుంకుమ చీర సరే లు అందించి గౌరవించడం జరుగుతున్నదని మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొత్తపేట జిక్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్తపేట బ్రదర్స్ పాల్గొన్నారు.

కారు బైక్ ఢీ... ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె తాడిపత్రి రహదారిలో గల రాళ్లకొత్తూరు సమీపంలో బైకును కారు అతివేగంతో వచ్చి గుద్దడంతో బైక్ పై వెళుతున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించడం జరిగింది. ప్రమాదంలో గాయపడిన అవుకు మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన భార్య భర్త పేర్లు కృష్ణ (28) లక్ష్మి (25) ప్రదీప్ (5) గుర్తించారు. ఎస్సై రామి రెడ్డి కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

తెలుగు గంగ ఉద్యోగి మృతికి సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి

చెందిన తెలుగుగంగ ఉద్యోగి ఓబులేసు (48) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదివారం రాత్రి గ్రామానికి చేరుకొని ఆయన మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.సంతాపం తెలిపిన వారిలో ఆళ్ళగడ్డ డిటి రవీంద్ర ప్రసాద్,ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిటీసి పత్తి నారాయణ,వైసిపి నాయకులు శేషురమేష్,వెంకట రమణ,రహమాన్,మాబు,శేషయ్య,పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర బనగానపల్లి: బనగానపల్లె నుండి కైప రహదారిలో గల బిజ్జి తిమ్మన స్వామి నందు ఎంపీ నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె నాగేశ్వరరావు, చిన్న పుల్లయ్య, శీను, సుబ్బలక్ష్మి రెడ్డి, ప్రతాప్ యాదవ్ వైసిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో నాటు సారా అమ్మకాలు

- వంతులు వారిగా గ్రామాలలో విక్రయాలు
- తయారీ రవాణాదారులే కీలక పాత్ర
- పట్టించుకోని సెబ్ అధికారులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల వ్యాప్తంగా ఇటీవల సారా నాటు విక్రయాలు జోరందుకున్నాయి. కొన్ని నెలలుగా చుక్కాసారా కనపడని మండలంలో మళ్లీ విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయి. వంతుల వారిగా గ్రామాలను పంచుకున్న పక్క మండలానికి చెందిన కొందరు తయారీదారులు తామే సారా తయారీ,రవాణా తో పాటు గ్రామాలకు వచ్చిఅమ్మకాలు సాగిస్తున్నారు. మరికొందరు డెలివరీ బాయ్ తరహాలో లీటర్ రెండు లీటర్ మూడు లీటర్ల ప్యాకెట్ల రూపంలో ఇండ్లబద్దకే వచ్చి కావాల్సినవారికి అందజేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరు నెలలపాటు సారా విక్రయాలు మండలంలో నిలిచిపోయి ఇప్పుడు మళ్లీ జోరందుకోవడంతో అమ్మకదారులకు ఎవరు అండగా ఉన్నారన్నదే చర్చనీయాంశంగా మారింది. నాటు సారా బంద్ అయిందన్న సంబరం ఆవిరి కావడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవుకు మండలం కొండమనాయన పల్లి తండా నుండి నేరుగా తయారుదారిలే మోటార్ సైకిల్ పై తరలిస్తూ ఆయా గ్రామాల్లో అమ్మకాలు సాగిస్తున్నారు. పెట్నీకోట,కొలిమిగుండ్ల,కల్వటాల,చింతలాయపల్లి, గోరుమానుపల్లి,బెలుం ,మీర్జా పురం,కనకాద్రి పల్లి తదితర గ్రామాల పరిధిలో విచ్చలవిడిగా నాటు

సారా విక్రయాలు సాగుతున్నాయి. తయారీదారులే వంతుల వారీగా గ్రామాలకు వచ్చి పగటిపూట సారాను అమ్ముకొని చీకటి పడే వేళ తమ స్వగ్రామాలకు వెళుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మూడు పువ్వులు ఆరు కాయలుగా మత్తు వ్యాపారం జరుగుతున్న సెబ్ అధికారులు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ మద్యం ధర అధికంగా ఉండడంతోనే మద్యం ప్రియులు తక్కువ ధరకు లభించేనాటు సారా వైపు పరుగులు తీస్తున్నాడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అమ్మకాలు కొనసాగుతున్నాయి. కట్టడి చేయాల్సిన అధికారులు కూడా గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో సారా విక్రయాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు విచ్చలవిడిగా సాగుతున్న సారా అమ్మకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న మా భవిష్యత్తు జగనన్న నమ్మకం అనే కార్యక్రమం ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారిది లాంటిదని నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల మండలం పరిధిలోని చాబోలు గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు జగనన్నమా నమ్మకం కార్యక్రమం వైఎస్ఆర్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పార్టీలకతీతంగాఎటువంటి తారతమ్యం లేకుండా అభివృద్ధి చేశామని అందువల్ల నియోజకవర్గ ప్రజలందరూ మమ్మల్ని ఆశీర్వదించాలని, నీతి నిజాయితీగా మీకోసం పనిచేస్తున్నామని మీ ఆశీస్సులు కావాలన్నారు.కాగా పేద,బడుగు,బలహీన మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులైన అందరికి

నవరత్నాలను ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇవ్వడం జరిగిందన్నారు.మేలు చేసే ప్రభుత్వాన్ని మరిచిపోవద్దని ఆయన కోరారు అలాగే టీడీపీ మోసపూరిత మాయమాటలు,నమ్మి మరొక్కసారి మోసపోయారో మళ్లీ పాతరోజులు పునరావృతం అవుతాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగనందిరెడ్డి, కడియం తిమ్మతి, ఎంపీటీసీ దావీదు,సర్పంచ్ మౌనిక, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలందరికీ చికిత్సలు అందుబాటులోకి రావాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ఐఎంఎ ఆధ్వర్యంలో నంద్యాల క్రిటికల్ కేర్ సెంటర్, ఇండస్ హార్ట్ ఇనిస్టిట్యూట్, నంద్యాల ఇంటెన్సివ్ ట్రామా కేర్ ఆసుపత్రిల నిర్వహణలో నంద్యాలలో రెండు రోజుల పాటు సూరజ్ గ్రాండ్ హెూటల్ సమావేశ మందిరంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతమైంది. ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ అత్యంత ఆధునిక వైద్య విధానాలు, చికిత్సా ప్రక్రియలపై పలు రాష్ట్రాల నుండి హాజరైన వైద్యులకు అవగాహన, శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అన్నీ ప్రాంతాల్లో ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఐఎంఎ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రాకేష్ రెడ్డి, నంద్యాల క్రిటికల్ కేర్ సెంటర్ వైద్యులు డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు,

డాక్టర్ మధుసూదన రావు, ఐఎంఎ మహిళా విభాగం నాయకులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ, డాక్టర్ సౌజన్య, డాక్టర్ మాధవి, డాక్టర్ చరిష్మా పాల్గొన్నారు. సదస్సులో వివిధ నగరాల నుండి వచ్చిన ప్రముఖ సూపర్ స్పెషాలిటీ నిపుణులు వైద్యులు సంపత్, రాజశేఖర్ చక్రవర్తి, సామవేదం శ్రీనివాస్, ఘనశ్యామ్, ప్రదీప్,సునీల్ పాండ్య, జహంగీర్, అషిమా, సుబ్బారెడ్డి వివిధ అంశాలపై ప్రసంగించారు. సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 250 మంది వైద్యులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

కేసీ కెనాల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : పంటలకు నిరంధించకుండా పవర్ ఆఫీస్ కు నీరు అందిస్తున్న కేసీ కెనాల్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్చార్జి ఎల్ స్వాములు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బనకచర్ల రెగ్యులేటర్ దగ్గర ఉన్న పవర్ ప్లాంట్ కు నీళ్లు విడిచే చోటును బీఎస్పీ నందికొట్కూరు ఇన్చార్జి స్వాములు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో ఆదివారం సందర్శించారు. ఈ స్వాములు మాట్లాడుతూ మండలంలోని శాంతి నిలయం, ఎర్ర గూడూరు, బానకచర్ల, వేంపెంట గ్రామాల రైతులు మొక్కజొన్న మినుము జొన్న పంటలు వేల ఎకరాల్లో ఎరువులు క్రిమిసంరక మందులకు లక్షల్లో ఖర్చు చేసి సాగు చేస్తున్నారు పంటలు చివరి దశలో ఉన్నాయని సంతోషంగా ఉన్న ఆయా గ్రామాల రైతులకు కేసీ కెనాల్ అధికారులు వారం రోజులుగా లాకెన్సుల దగ్గర పవర్ ఆఫీసుకు నీరువదిలి పక్కన శాంతి నిలయం దగ్గర తూము తెరవనందున రైతులు పండించే పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు, కేసీ కెనాల్ అధికారులు ధనార్జనే

ధ్యేయంగా పనిచేస్తున్నారే తప్ప రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యారని ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే తప్ప నీరు వదలరా అని అన్నారు,రైతులు వేసిన పంటలు చేతికందాలంటే ఈనెల చివరి వరకు కేసీ కెనాల్ కు నీరు అందిస్తే రైతులందరికీ పంటలు చేతికొస్తాయని రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఈ నెల చివరి వరకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని లేదంటే అన్ని గ్రామాల రైతులను ఏకం చేసి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బానకచర్ల బీఎస్పీ నాయకులు,వెంకటరమణ,కురుమన్న, రైతులు నాగేశ్వరరావు, వలి, సాంబయ్య, రాజు,చక్రపాణి,మద్దిలేటి, సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

జగన్ తోనే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : రాబోయే రోజుల్లో జగనన్నే మళ్ళీ సీఎం అవుతారని కో ఆప్షన్ మెంబర్ పాతపేట రఫీ అన్నారు.ఆదివారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం లో 7వ వార్డు లో మహమద్ రఫీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామలన్నీ అమలు చేస్తున్న ఏకైక నాయకుడు జగన్ అని, జగన్ అంటేనే నమ్మకమని అన్నారు.నవ రత్నాలు,అరోగ్య శ్రీ, నిరుపేదలకు వరమని తెలిపారు.దుబాయ్ శీను, అలా ఈశ్వర్ కుమార్, చాంద్ సిద్దయ్య ,కాజావలి, రహంతుల్లా వాలంటరీలు, గృహసారధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జగనన్న పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైకాపా పట్టణ కన్వీనర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, చిన్నపిల్లల వైద్యులు శీలం సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని భావనారాయణ స్వామి వీధి, లింగమయ్య వీధి , కోవెలకుంట్ల రోడ్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి నాలుగు సంవత్సరాలలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించి జగన్ స్టిక్కర్లను గోడలపై అతికించారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్ని అవస్థలు పడ్డారో వైకాపా ప్రభుత్వానికి గత టిడిపి ప్రభుత్వానికి తేడాను ప్రజలకు వివరించారు. అనేక చోట్ల ప్రజలు సానుకూలంగా స్పందించి జగనన్న ప్రభుత్వం బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి శేఖర్ రెడ్డి,దామోదర్ రెడ్డి కౌన్సిలర్ వరాలమ్మ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రిని కలసిన సీనియర్ న్యాయవాది

విశాలాంధ్ర - నంద్యాల : టిడిపి పార్టీలో చేరుతున్న సీనియర్ న్యాయవాది

తాతిరెడ్డి తులసిరెడ్డి తన అనుచరులతో కలిసి మర్యాదపూర్వకంగా మాజీమంత్రి భూమా అఖిలప్రియ, యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్ లను కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాలలో బలోపేతం, లోకేష్ యువగలం పాదయాత్ర తదితర పలు అంశాలపై చర్చించారు. వీరి వెంట మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు, పలువురు టిడిపి నాయకులు, తులసి రెడ్డి అభిమానులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

నిరసనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లె : నేడు నంద్యాల సెంటర్లో నిరసన కార్యక్రమానికి నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగిరి రాముడు పిలుపు పిలుపునిచ్చారు. పెరిగిన వంట గ్యాస్ సిలిండర్ రేటు, నిత్యవసర సరుకులు, వంటనూనె,పప్పు ధాన్యాలు, పెట్రోల్, డీజిల్,బస్సు చార్జీలు పెంచిన రేట్లు, ఇతర సమస్యల పైన నంద్యాలలో జరుగు నిరసన కార్యక్రమాలకు కమ్యూనిస్టు ప్రజలు,మహిళలు,కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు వైఎస్ఆర్ ఆసరా

విశాలాంధ్ర-పగిడ్యాల : మండల కేంద్రమైన పగిడ్యాల నందు సోమవారం వైయస్సార్ ఆసరా పథకము కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ఏపీఎం శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమమునకు ఎమ్మెల్యే ఆర్థర్ హాజరు కానున్నట్లు తెలిపారు. మండలంలోని 756, పొదుపు గ్రూపు సంఘాలకు మూడో విడత ఆసరా పథకం కింద 20 కోట్ల 46 లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. వైయస్ ఆర్ ఆసరా పథకము కార్యక్రమంలో పొదుపు గ్రూపు మహిళలు హాజరు కావాలని ఆయన కోరారు.

టీడీపీకి పెరుగుతున్న ఆదరణ

విశాలాంధ్ర - వెలుగోడు : వైసీపీ పాలనలో ఇబ్బందులు పడిన ప్రజలు, టిడిపి పార్టీ పట్ల ఆదరణ పెరిగిందని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణంలో ఆదివారం సాయంత్రం ఇదేం కర్మ కార్యక్రమం గుర్రం పేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శేషి రెడ్డి , అబ్దుల్ కలాం , హుసేన్ , చాకలి నాగస్వామి , మోమిన్ రసూల్, డాక్టర్ జాకీర్, ఖలీలుల్లా ఖాన్ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - బనగానపల్లె: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా

బనగానపల్లె పట్టణంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు అన్ని మసీదులకు బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి మసీదులో ప్రత్యేక పాతేహాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం తన అదృష్టంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె ముస్లింలు, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, వార్డు మెంబర్లు అల్తా హుస్సేన్, అత్తర్ కలాం, రాయలసీమ సలాం, టంగుటూరు సీనయ్య, ఇస్మాయిల్ ఖాన్ , హర్షద్, బొబ్బుల గోపాల్ రెడ్డి, బెడుదల మహేశ్వర్ రెడ్డి,తులసి రెడ్డి,బండి మాలిశ్వర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,సింకేశ్వర్ రెడ్డి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

స్మశానాల అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని నగర పంచాయతీ

పరిధిలోని స్మశానాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చైర్మన్ సి.హెచ్. చలం రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని హనుమాన్ నగర్ లోని ముస్లిం సోదరుల వినతి మేరకు,ముస్లిం స్మశాన వాటికకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో ముస్లిం స్మశాన వాటికతో పాటు హిందూ, క్రిస్టియన్ స్మశాన వాటికలు సైతం అనుకూలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని,ప్రజలు అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని గుర్తించుకోవాలన్నారు.ఈ స్మశాన స్థలాన్ని పరిశీలించి వారిలో చైర్మన్‌తో పాటు ముస్లిం,మైనార్టీ సీనియర్ నాయకులు ముర్తుజావలి ,నిరంజన్,మధు,తదితర కాలనీల వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 10, ఏప్రిల్ 2023

నాడు నేడు పనుల భారాన్ని తగ్గించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : నాడు నేడు పనులలో ఉపాధ్యాయులు పడుతున్న అవస్తులను గుర్తించి ఆప్ అప్లోడ్ పని భారం నుంచి తప్పించాలని ఆదివారం డివిజన్ కార్యాలయంలో ఎస్టియు సీనియర్ నాయకుడు మహాదేవ్ప అధ్యక్షతన జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరసింహులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెండవ విడత నాడు నేడు పాఠశాలల పనుల ఆప్ ల నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కల్పించాలన్నారు. పాఠశాలలో ఎన్నో ఆప్ లను అప్లోడ్ చేయడంతో పాటు ఎండిఎం చెందిన ఆప్ అప్లోడ్ చేయడం వంటి అనేక రకాల పనులలో బిజీ ఉన్నందున ప్రధానోపాధ్యాయులను నాడు నేడు పనులను అంటగట్టడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని నిలదీశారు. ె సమావేశంలో ఎస్టీయు ఉపాధ్యాయులు సుంకన్న, రామాంజనేయులు,రామ్మోహన్ రెడ్డి,సత్యన్న,భాస్కర్, లింగప్ప,ఆంజనేయ ఉన్నారు.

విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్‌యూఐ లక్ష్యం

ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

ఎన్ఎస్‌యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నాగమధు

విశాలాంధ్ర - కర్నూలురూరల్ : విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్యుఐ లక్ష్యమని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎం నాగమధు యాదవ్ తెలియజేశారు. భారతరత్న, తొలి మహిళ ప్రధానమంత్రి, పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) 53వ ఆవిర్భావ దినోత్సవంను ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఎన్ఎస్యుఐ జెండాను రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్ ఆవిష్కరించడం జరిగింది. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్ మాట్లాడుతూ 1971 సంవత్సరం ఏప్రిల్ 9న ఢిల్లీలో ఎన్ఎస్యుఐ విద్యార్థి విభాగాన్ని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభించారని,విద్యార్థుల సమస్యలపై, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై, విద్యార్థులు యువత స్పందించి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, అందుకే ఎన్ఎస్‌యుఐ ఆవిర్భవించిందన్నారు. విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్యుఐ లక్ష్యమన్నారు. చదువు, స్వేచ్ఛ, ఉపాధి, భారతదేశంలో ప్రతి ఒక్కరికి అందించడము కోసం ఎన్ఎస్ యుఐ నిరంతరంగా పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వీరేష్ యాదవ్ , శ్రీనివాస్, రాయలసీమ యూనివర్సిటీ అధ్యక్షులు జనార్ధన్, రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరయ్య, వెంకటేష్ ఈరన్న, సాయి, మాలిక్, ఠాగూర్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట, చిన్నతుంబలం, కంబలదిన్నె, జాలవాడి, హెచ్ మురవణి, పెద్దకడబూరు తదితర గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన పెద్దకడబూరులో సిఎస్ఐ చర్చి పాస్టర్ మనోహర్ బాబు, ఆర్ సి ఎం చర్చి ఫాదర్ సంజీవరావు ఆధ్వర్యంలో ఆయా చర్చి లను పూలమాలలతో సుందరంగా అలం కరించారు. వేకువజామున, సాయంత్రం ఆయా చర్చలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా వారు సందేశమిస్తూ లోక కళ్యాణం నిమిత్తం యేసుక్రీస్తు సిలువలో మరణించి, మరలా మూడవ రోజున సమాధి నుంచి తిరిగి లేచాడన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సత్ ప్రవర్తన ఇతరుల ఎడల ప్రేమ, దయ, జాలి కలిగి ఏసుక్రీస్తు అడుగు జాడలలో నడవాలని కోరారు.

నూతన మసీదు నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక మెట్టివీధీ లో నూతన మసీదు నిర్మాణం ముస్లిం సోదరులు నిర్మిస్తున్నారు. గ్రామం లో ముస్లీం సోదరులు ఎవరికి చేతనైనంత వారు మసీదు కు ఆర్థిక సహాయం చేస్తున్నారు.అలాగే గోనెగండ్ల గ్రామం లో ముస్లీం సోదరులు జనాభా ఎక్కువగా ఉంది.అందుకు ముస్లీం సోదరులు నవాజ్ ప్రార్థనలు కోరకు నూతనంగా మసీదు నిర్మిస్తున్నారు. అందుకు మసీదు నిర్మాణం కొరకు తన వంతుగా గంజిహళ్లి బడేసాహేబ్ దర్గ పీఠాధిపతిలు సయ్యద్ చిన్న ముద్గోల్,రూ. 50,116/-ముస్లీం మత పెద్దలకు నగదు గా అందజేశారు. మస్లీం మత పెద్దలు సయ్యద్ చిన్న ముద్గోల్ కు శాలువా, పూలమాల తో సన్మానం చేశారు.వారు వారి కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా రఫీక్ హాఫీసా, ఎస్ ఎన్ మాబువలి, మాట్లాడుతూ గ్రామంలో మసీదు నిర్మాణం చేపట్టుతున్నాము. గ్రామంలో ముస్లిం సోదరులు సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మత పెద్దలు కట్టుబడి ఖలీల్, కట్టుబడి షబ్బీర్, అల్లాబాకష్, ఉస్మాన్,బడేసా, అక్బర్,గౌసు మెద్దిన్, మన్సూర్, పాల్గొన్నారు.

వీఆర్ఏ నాగేశ్ మృతి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని హెబ్బటం వీఆర్ఏ నాగేష్ అనారోగ్యంతో మృతి చెందారని తాసిల్దార్ హుస్సేన్ సాబ్ ఆదివారం తెలిపారు. మృతుని మట్టి ఖర్చులకు 15వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. వీఆర్ఏ నాగేష్ విధుల్లో అంకితభావంతో పనిచేసి గ్రామాభివృద్ధికి రెవిన్యూ శాఖకు మంచిపేరు తీసుకువచ్చాడని కొనియాడారు. వీఆర్ఏ నాగేశ్ మృతి తీరని లోటు అని వీఆర్ఏ సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య ఆదోని డివిజన్ విఆర్ఏ సంఘం ఉపాధ్యక్షుడు సిద్దలింగప్ప మండల టిఆర్ఎస్ సంఘం ఉపాధ్యక్షులు మౌలాలి అన్నారు. ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాగేష్ భార్యకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినోజ్ కుమార్, వీఆర్ఏలు వీర నాగప్పజయప్ప, తిక్కయ్య పాల్గొన్నారు.

చనుగొండ్లలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - గూడూరు : మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామంలో పుట్టపర్తి సీఐ శ్యామారావు ఆధ్వర్యంలో ఆదివారం గుండె మరియు కిడ్నీకి సంబంధిత ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని సచివాలయం ఆవరణలో కిమ్స్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గుండె మరియు కిడ్నీ బిపి షుగర్ ఈసీజీ వంటి వైద్య పరీక్షలను దాదాపుగా 495 మందికి ఉచితంగా నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ శ్యామా రావు మాట్లాడుతూ తన సొంత గ్రామమైన చనుగొండ్ల గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం సంతోషకరమైన విషయమని రాబోవు రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలకు అందిస్తూ సేవలు చేపడతారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నేతలు ప్రజలు పాల్గొన్నారు.

అధిక సుంకాలను అరికట్టాలి

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని రోడ్డు సైడ్ చిరు వ్యాపారస్తుల దగ్గర నుండి అధిక సుంకాలను అరికట్టాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య, తాలూకా కార్యదర్శి రంగన్న లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన చిరు వ్యాపారస్తుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు సైడ్ చిరు వ్యాపారస్తులు తమ జీవనోపాధి కోసం అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని వివిధ రకాల వ్యాపారాలు చేసుకుని జీవనం గడుపుతున్నారని, అధికారులు వారి నుండి అధిక సుంకాలు వసూలు చేస్తూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఏఐటీయూసీ నాయకులు గుండు భాష, రామచంద్ర, చిరు వ్యాపారుల సంఘం నాయకులు ఈరన్న, భాస్కర్, లక్ష్మీదేవి, లింగమ్మ, మహేష్, మధు, భాష పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్ జయంతి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని గజ్జహళ్లిలో ఆదివారం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 103 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీటీసీ మల్లికార్జున మాట్లాడుతూ విన్సెంట్ ఫెర్రర్ రాయలసీమలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అలాగే ఎస్సీ ఎస్టీల సంక్షేమ కోసం పాటుపడ్డారని కొనియాడారు. దళితులకు ఇల్లు నిర్మించి ఆశ్రయ దాతగా నిలిచారని అన్నారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలను మరవలేమని అన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేంచప్ప ,ఆర్ డి టి సిబ్బంది ఆంజనేయ, ఉలిగమ్మ, ఎలిశమ్మ, లింగమ్మ ,లక్ష్మి ,మారమ్మ, గ్రామ పెద్దలు కంచప్ఈరప్ప ,రామలింగ, పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర - పత్తికొండ : చంద్ర రాజేశ్వరరావు జీవితం ఆదర్శనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు తెలిపారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి వేడుకలను సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, భూ పోరాట యోధుడు, సామ్యవాది తొలితరం కమ్యూనిస్టు ఉద్యమ అగ్ర నాయకులలో చంద్ర రాజేశ్వరరావు ఒకరిని, ఆయన ఆశయ సాధన కోసం ఉద్యమాలు చేపడుదామని పిలుపు పిలుపు నిచ్చారు.దేశ సమైక్యత కోసం, అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లినందుకు రాజేశ్వరరావును ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డుతో సోవియట్ యూనియన్, ఆర్డర్ ఆఫ్ డెమిట్రో వ్ అవార్డుతో బల్గేరియా, అలాగే చెకోస్లో వేకియా, మంగోలియా దేశాలు సత్కరించాయని తెలిపారు. కామ్రేడ్ చంద్రరాజేశ్వరరావు 28 సంవత్సరాలకు పైగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పేద ప్రజల పక్షాన అనేక రాజీలేని పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. పార్టీ శ్రేణులు కామ్రేడ్ చం ద్ర రాజేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు కారన్న, తిమ్మయ్య, కృష్ణయ్య ప్రజాసంఘాల నాయకులు, రంగన్న, నెట్టికంటయ్య, గుండు భాష, రామచంద్ర, కాశి, భక్షాల ఈరన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు : భూ పోరాట యోధుడు జమీందారీ కుటుంబంలో పుట్టి పేద ప్రజల కోసం తన యావదాస్తిని త్యాగం చేసి తుది శ్వాస విడిచే వరకు పేద ప్రజల పక్షాన పోరాడిన కామ్రేడ్ చంద్రా రాజేశ్వరరావు గారి 29వ వర్ధంతి సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో భూ పోరాట స్థలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షత వహించగా చంద్రా రాజేశ్వరరావు గారి చిత్రపటానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి లు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు విలువలకు చిరునామగా చంద్రా రాజేశ్వరరావు గారు నిలిచారని తొలితరం కమ్యూనిస్టు నాయకులలో అగ్రగన్యుడిగా దేశ ప్రజలందరికీ సుపరిచితుడని ఆంధ్రాలోని కృష్ణాజిల్లా చల్లపల్లికి దగ్గర మంగళాపురం గ్రామంలో జన్మించి పేద ప్రజలకు సాగు భూములు సాధన కోసం చిన్న వయసులోనే చల్లపల్లి జమీందారుకు వ్యతిరేక పోరాటానికి ప్రత్యక్ష నాయకత్వం వహించి తన వాటాగా వచ్చిన పనులను పేద ప్రజలకు పంచి ఆ తర్వాత క్రమంలో కమ్యూనిస్టు ఉద్యమ అగ్ర నాయకులుగా ఎదిగి కమ్యూనిస్టు విలువలను ఆచరణలో పెట్టి ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులకు ఆదర్శంగా నిలిచారని వారు పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన లక్ష్యంగా పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు పనిచేసినప్పుడే ఆయనకు నిజమైన నివ్వాలని ఆ వైపున ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్త ప్రజాసంఘాల నాయకులు ఉద్యమ కార్య చరణకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఆయన ఉద్యమస్ఫూర్తితో సిపిఐ పేద ప్రజల గృహాల కోసం చేస్తున్న భూ పోరాటం విజయవంతం కావడం కోసం కార్యకర్తలను సైనికుల్లా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఐటియుసి నగర అధ్యక్షులు వెంకటేశు ,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, అశోక్ ,సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కుమారు ,ఈశ్వర్ ,గిడ్డమ్మ ,అమీనాబి, ఏఐటియుసి నగర నాయకులు కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామంజి, పురుషోత్తం, రంగనాయకులు రమేష్ ,రేణుకమ్మ ,రామాంజనేయులు, వెంకటేశు, వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ : తొలితరం కమ్యూనిస్టు, భూపోరాట యోధుడు, స్వాతంత్ర సమరయోధుడు సుదీర్ఘ కాలం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రజా ఉద్యమాల్ని నడిపించి చివరకి తన యావత్ ఆస్తుల్ని పేదలకు పంచిన అరుదైన మహోన్నతులు–"ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత" – అమరజీవి

కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి లిరైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం సత్తన్నలి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో లిసిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, పట్టణ సహాయ కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ సీపీఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, విజయవాడ రౌడీల గుండెల్లో జనసేవాదళ్ స్థాపించి రైళ్లు పరిగెత్తించి స్ఫూర్తి ప్రదాత, కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, యావద్ ఆస్తిని పేదలకు పంచిన త్యాగశీలి, ధనిక పేద తేడాల్లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తి కామ్రేడ్. చంద్ర.రాజేశ్వరరావు అని, .ఆంధ్రాలోని కృష్ణాజిల్లా చల్లపల్లికి దగ్గరగా వున్న మంగళాపురం గ్రామం వీరి పుట్టిన ప్రాంతం పేదలకు సాగుభూముల సాధన కోసం చిన్న వయసులోనే చల్లపల్లి రాజాకు వ్యతిరేకంగా పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించారన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మ గురుడు, సిపిఐ నాయకులు వీరేష్, నరసింహులు ,విజయ్, ఉదయ్, నరసింహులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : భూ పోరాటాల యోధుడు. పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్. చంద్ర. రాజేశ్వరరావు నాగేశ్వరావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు. తొలితరం కమ్యూనిస్టు, భూపోరాట యోధులు సుదీర్ఘ కాలం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రజా ఉద్యమాల్ని నడిపించి తన ఆస్తుల్ని పేదలకు పంచిన అరుదైన మహోన్నతులు–"ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత" – అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక వెల్దుర్తి మండలంలో సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టీ. కృష్ణలి మాట్లాడుతూ సీపీఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, విజయవాడ రౌడీల గుండెల్లో జనసేవాదళ్ స్థాపించి రైళ్లు పరిగెత్తించి స్ఫూర్తి ప్రదాత, కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, మహా మనిషి, యావద్ ఆస్తిని పేదలకు పంచిన త్యాగశీలి, ధనిక పేద తేడాల్లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తి కామ్రేడ్. చంద్ర.రాజేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి జి.మాధవ్ కృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.రాజు పట్టణ కార్యదర్శి, గిరిబాబు ,వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు, వెంకటేశ్వర్లు ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమదులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్ళీ ఆశీర్వదించాలి

విశాలాంధ్ర ఆస్పరి : పేదల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను ప్రజలంతా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని జిల్లా కెడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మూలింటి రాదమ్మ లు కోరారు. కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఆదివారం ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేడీసీసీ డైరెక్టర్, సచివాలయ కన్వీనర్ మూలింటి రాధమ్మ తో పాటు వైయస్సార్సీపి నాయకులు, గృహ సారథులు ఇంటింటికి వెళ్లి గత టిడిపి పాలనకు ప్రస్తుత వైయస్సార్సీపి ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాలను వివరించారు. అలాగే గోడలకు జగనన్న స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా వాడవాడలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఏ ఇంటికి వెళ్లినా ఆత్మీయ పలకరింపు ఉందని, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని ప్రజా మద్దతు పుస్తకంలో తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు, గ్రామ వాలంటరీలు, గృహ సారథులు గఫూర్, నాగార్జున, శివ, స్రవంతి, మహానంది, సంజప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డే తమకు నమ్మకం, తమకు భవిష్యత్తు అని సచివాలయ కన్వీనర్లు సొసైటీ అధ్యక్షులు రవీంద్ర, వీరేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో వైసీపీ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ గత టిడిపి ప్రభుత్వానికి, నేటి వైసీపీ ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కడబూరప్ప, లక్ష్మన్న, యోహాను, లింగన్న గౌడ్, సోమన్న గౌడ్,సాధిక్ భాష, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్లే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందని ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా అన్నారు. హొళగుందలో ఆదివారం జగనన్న మా విశ్వాసం మా నమ్మకం కార్యక్రమాన్ని చేపడుతూ ఈ బీసీ కాలనీలో గోడ స్టిక్కర్లు వాల్ పోస్టర్లు అతికించారు. ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారంగా నవరత్నాల క్యాలెండర్ ప్రకారంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. .కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా, వైకాపా నాయకులు అనుమప్ప, రవికాంత్, చంద్రి, ఫజల్ ,మహమ్మద్, అనీఫ్ ,గృహసారతులు సచివాలయం కన్వీనర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

భర్తను హత్య చేసిన భార్య

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని మాధవరం గ్రామానికి చెందిన ఉప్పర నారాయణను భార్య ఉప్పర వరలక్ష్మి ప్రియుడు ఉప్పర గోవిందుతో కలిసి హత్య చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మంత్రాలయం సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు మేరకు ఉప్పర నారాయణ తన భార్యను మానసికంగా ఇబ్బంది పెట్టే వాడని మందుకు బానిసై భార్యను చిత్రహింసలు గురిచేసినప్పటికీ సహించేదని అలాగే మేలో ఉప్పర నారాయణ మాధవరం తన సొంత ఇల్లు నుంచి బయటకు వెళ్లగా నారాయణ భార్య ఉప్పర వరలక్ష్మి జూన్ పోలీస్ స్టేషన్లో తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. పోలీసులు ఫిర్యాదు మేరకు గాలింపు చేసి ఉప్పర నారాయణ యొక్క సెల్ఫోన్ ట్రేస్ అవుట్ చేయగా ప్రియుడు గోవిందుతో నారాయణ యొక్క భార్య మాట్లాడిస్తూ ఉండేదని తెలిపారు. అలాగే పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఉప్పర నారాయణ బాడీ రైలు పట్టాలపై కర్నూలు పోస్టల్ కాలనీ రైలు పట్టాలపై పడి ఉండడంతో సమాచారం అందుకున్న మంత్రాలయం సీఐ తన సిబ్బందితో కలసి బాడీ భార్య వరలక్ష్మికి సమాచారం ఇవ్వగా ప్రియుడు గోవిందతో కలిసి హత్య చేసినట్లు భార్య ఒప్పుకుంది. ఆదివారం సీఐ శ్రీనివాసులు మాధవరం ఎస్సై కిరణ్ కుమార్ మంత్రాలయం ఎస్సై వేణుగోపాల్ రాజు లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి వారిద్దరిని రిమాండ్కు పంపినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

విశాలాంధ్ర - కర్నూలు : ఏసుక్రీస్తు ఆశీస్సులు కర్నూలు ప్రజలపై ఎప్పటికీ ఉండాలని తాను ప్రార్థించినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టీజీ భరత్ అన్నారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఆయన నగరంలోని పలు చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటీ వారిని గౌరవించాలని ఎదుటివారిలో మంచిని గ్రహించాలన్నారు. బైబిల్ ను ఫాలో అయితే ఎన్నో మంచి విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఇక తాను చిన్నప్పుడు తన స్నేహితులతో కలిసి చర్చికి వెళ్లే వాడినని టీజీ భరత్ తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. యేసు పుట్టిన ప్రాంతమైన బెత్లెహేము వెళ్లాలన్న ఆశ ఉన్నవారిని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రత్యేక స్కీమ్ పెట్టి ఆ పవిత్ర ప్రాంతానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని మరోసారిహామీ ఇచ్చారు. టిడిపి నేతలు గున్న మార్క్, మన్సూర్ ఆలీఖాన్, ప్రసాదరావు, రాజ్ కుమార్, యేసు, శివ, సురేంద్ర, మధు, ఈశ్వర్, పెంచలయ్య, గణేష్, సముద్రాల శ్రీధర్, పాల్గొన్నారు.

టీడీపీలోకి దేశాయ్ గురురాజారావు !

విశాలాంధ్ర - నందవరం : నందవరం దేశాయ్ నెట్వర్క్ అధినేత దేశాయ్ గురురాజరావు త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దేశాయ్ గురురాజరావు కొన్ని సంవత్సరాలుగా అన్ని పార్టీలకు దూరంగా ఉన్నారు. ఏ పార్టీలో ఎలాంటి పదవులు లేకున్నా స్వశక్తితో ఎదిగి ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో దేశాయ్ యూత్ అసోసియేషన్ స్థాపించారు. మండలంలోని యూత్ సహకారంతో ప్రజలకు ఆర్థికంగా సహాయం చేయాలన్న ఉద్దేశంతో నిరుపేదలకు తనవంతు గా సహాయాన్ని అందజేస్తున్నారు. ప్రస్తుతం యూత్ లో అటు ప్రజలలో మంచి పేరు సంపాదించుకున్న ఆయనను కొన్ని పార్టీలు తమ పార్టీలోకి ఆహ్వానించారు.కానీ ఇప్పటి వరకు ఏపార్టీలో వెళ్ళలేదు.ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో మీలాంటి వారు పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని తెదేపాలో చేరాలి అని ఆయనతో సుదీర్ఘకాలంగా రాజకీయ ప్రయాణం చేస్తున్న కొందరు నేతలు ఒత్తిడి తెచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు, ప్రజాక్షేమం దృష్ట్యా తెదేపాలో చేరాలని వారు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. గడిచిన కాలంలో ఏ అధికార పదవుల్లో లేకపోయినా యూత్ ,వారి అనుచరులు నా వెన్నంటి నిలిచారని. కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నారు.కాబట్టి అందరి నిర్ణయం తీసుకుని అందరి నిర్ణయం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఫాదర్ విన్సెంట్ జయంతి

విశాలాంధ్ర-కోసిగి : నియోజక వర్గంలోని కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం, మంత్రాలయం మండలాల్లో ఆదివారం ఫాదర్ విన్సెంట్ 103వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో గతంలో ఇచ్చిన హుండీల ద్వారా పొదుపు చేసిన మొత్తాన్ని తల్లిదండ్రులు లేని అనాధ పిల్లల చదువుల కోసం ఈ డబ్బులను వినియోగిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. రీజనల్ డైరెక్టర్ రామేశ్వరి, ఏరియా టీమ్ లీడర్ కృష్ణయ్య, కోఆర్డినేటర్ మారుతీ రావు, సిబ్బంది బసవరాజు పాల్గొన్నారు.